1945

# PADUKA




Distributors :

## CHAMRIA TALKIE DISTRIBUTORS,

VIJAYAWADA-2

# "పా దు కా ప ట్టా భి షే క ము"

## —: కథాసంగ్రహము :—

—(౦)—

దశరథమహారాజు చాలాకాలం రాజ్యముపాలించి, ఒకనాడు తన జ్యేష్ఠకుమారుడైన శ్రీరామునికి పట్టం కట్టానని ప్రకటిస్తాడు. అంతా ఆమోదిస్తారు.

శ్రీరామచంద్రుని పట్టాభిషేకానికని అందరూ ఉత్సవాలు చేస్తుంటే కైకేయియొక్క దాసి మంథరకు అసూయపుట్టుంది. వెంటనేపోయి కైకకు దుర్బోధ చేస్తుంది. భరతుడు లేని సమయంచూచి రాజు రామునకు పట్టాభిషేకం చేస్తున్నాడనీ - యికమీద కైకాభరతులు శ్రీరామకౌసల్యలకు సేవచేసి బ్రతుకవలసిందేనని - కైక నమ్ముతుంది. అయితే పట్టాభిషేకం ఆపేదెట్లా ? మంథరే చెపుతుంది ఉపాయం. 'ఇదివరలో కైకకు దశరథుడిచ్చిన రెండువరాలున్నై. వాటిని యిప్పుడు అడిగితే సరి. ఒకదానితో భరతునికి పట్టాభిషేకం, రెండవదానితో శ్రీరామునికి అరణ్యవాసం. కైకకు యిది నచ్చుతుంది.

పట్టాభిషేకసమాచారం స్వయంగా చెప్పాలని దశరథుడు వస్తే కైక కోపగించుకుని భీష్మించుకుంటుంది. దశరథుడు బుజ్జగించి ఏమికావాలో కోరుకో యిస్తా' నంటాడు. అప్పటికీ కైక లొంగదు. శ్రీరాముడిమీద ప్రమాణం చేస్తాడు రాజు. వెంటనే కైక తన రెండువరాలూ కోరుతుంది. దశరథుడు ఆశ్చర్యముజెంది మూర్ఛపోతాడు. కైక తనే శ్రీరాముని పిలిపించి చెపుతుంది. శ్రీరాముడు సంతోషముగా ఒప్పుకుంటాడు.

సీతాలక్ష్మణుల ప్రార్థనలమీద రాముడు వారినిగూడ తనతో తీసుకుపోవటానికీ అంగీకరిస్తాడు. అందరి అనుజ్ఞ తీసుకుని సీతారామలక్ష్మణులు సుమంత్రుడిరథంమీద వెళ్ళిపోతారు.

మామగారి వూరునుంచివచ్చిన భరతుడు అంతా తెలుసుకుని దుఃఖిస్తాడు. తల్లినికోపించి, తల్లులు గురువూ మొదలైనవారితో రాముడికొరకు అడవికి బయలుదేరుతాడు.

అక్కడ సీతారామలక్ష్మణులు భక్తుడైన గుహుని మర్యాదపొంది భరద్వాజుడు మొదలైన ఋషుల సత్కారాలు అనుభవించి చిత్రకూటంలో ఆశ్రమం ఏర్పరచుకుంటారు.

1945

భరతుడు వచ్చి శ్రీరాముని తిరిగి అయోధ్యకు రమ్మని ప్రార్థించ బోతాడు. 'ఆడినమాట తప్పరాదని' రాముడు భరతుని ఓదార్చుతాడు. అప్పుడు భరతుడు శ్రీరాముని పాదుకలను యివ్వమని కోర్తాడు - వాటికే పట్టాభిషేకం చేసి, తాను శ్రీరామ ప్రతినిధిగా అయోధ్య వెలుపలనే వుండి రాజ్యపాలన చేస్తానని. శ్రీరాముడు అంగీకరిస్తాడు - పాదుకాపట్టాభిషేకం.

మంగళం.

---

## పాటలు - పద్యములు

---

### ౧. పాట

కౌసల్య—కైకోను మిది దేవా - కరుణామతిసుమసేవా ॥కైకోను॥
నీ దయగాదే ముదమును గంటిన్ - యశోధరున్ ఆశాధరున్
రవికులసోముఁడౌ మా రాముని గంటిన్ - నీపదమే నిఖిల శుభా
కరము పరము దేవా ॥కైకోను॥
శుభకరా శ్రీకారా తారవారధారా,
నీ కృపానిరతిచే - మా రఘురాము రాజుగాఁగ
కరుణగంటి నీవే కైకొను॥

### ౨. పాట

అయోధ్యా పౌరులు

పురుషులు—సన్నుతింపరే,
శ్రీరఘురాముని సీతారాముని
ప్రీతితో పాడుచు ఆనందము పెంపొందఁగ ॥సన్ను॥
తోరణములతో పేరణములతో
రామరాజ్యవైభవముల రంజిలజేయఁగ నేడే ॥సన్ను॥
స్త్రీలు—చల్లని వాడమ్మా మారామచంద్రుడు
సత్యశీలుడమ్మా మా రామచంద్రుడు
రాముడే రాజారాముడే రవికులసోముడే స్తోముడే ॥చల్ల॥
పసుపుకుంకుమల పండుగ జేసుక
రాముని పాడుదమే రాజారాముని వేడుదమే ॥చల్ల॥

## ౩. పాట

కౌసల్య—శుభదిన మిదియే యశానుగా - శోభమీరెగా మా వంశము ॥శుభ॥
రాముడు రవికులరత్నదీపమై మంగళకరముగ మహిని ఏలగా
ఆశీస్సుల నిడరే మీ రాశీస్సుల నిడరే ॥శుభ॥

## ౪. పాట

కైక—ఏమే శారికా ఏమే శారికా శారికా, ఏదీపాడవే ఏదీ పాడవే
పాడవే రామరాజ్యశోభారాగము - పాడవే- పాడవే - పాడవే
నవవసంతమై ప్రకృతి అంతా - నవ్యసౌరభము వెదజల్లెను
ఆహా రామరాజ్యశోభా - చిన్ని వెన్నెలలు చిందుక మింటను
నెలబాలుండదే కలకలలాడే నహో రామరాజ్యశోభా,
రాముడు రత్నకిరీటధారియై - రాజిల్లగ ఆ రాజ్యపీఠమున
రాజిల్లగ సామ్రాజ్యపీఠమున
ఆనందమెకాదా ? మహదానందమెకాదా ?
జగదానందమెకాదా ? - కాదా ? కాదా ? ఆనందమె కాదా ?

## ౫ గ్రూప్ పాట

**మంగళస్నానం**

అందరు—రమణులార మన రామున కిపుడే
మంగళస్నానము చేయింతమె—శుభ
మంగళ గీతము పాడుదమే.
కౌసల్య—మాలతి సంపెంగ తైలము లలది,
సుమిత్ర—పునుగు జవాజీ మేన నలంది,
కౌసల్య—పుణ్యనదీతోయములను రాముని
అందరు—మంగళస్నానము చేయింతమె - శుభ
మంగళగీతము - పాడుదమే.

## ౬. పద్యం

దశరథుడు—
సీ॥ ఎవ్వాని తాపసి కీయ నేడ్చితినని - యింతదూర ముపన్యసించి నానో,
ఎవ్వాని జననమే యిద్ధమత్ప్రథు సౌఖ్య-నవనాటకమునకు నాందియయ్యె,
ఎవ్వానిపై మోహ మిట్టుల నన్నాడు - దానికంటెను జేలవానిజేసె,
ఎవ్వాని మూపుపై నెగయుచున్నది రేపు - రఘువంశమహనీయ రాజ్యలక్ష్మి

గీ॥ ఎవని చేతులమీదుగా నేను వెడలిపోవుటకు వేయిదేవుళ్ళ మ్రొక్కుచుంటి,
నట్టి రఘురామునితో నొట్టుబెట్టుకొందు - సరిగదా, కోరు సందేహసరణి మాని

## ౭. పద్యం

దశరథుడు —

సీ॥ చిదిమిన పాల్గారు చెక్కుటద్దములపై, జిలిబిలి చిరునవ్వు లొలయువాడు
కాళ్ళగజ్జెలు గల్లుగల్లు మనంగ నందరి కనుల్ చల్లగా తిరుగువాడు,
బుడిబుడినుడువుల పూర్వభూపాలగాథల నే నుడువుచో బలుకువాడు,
రాఘవా ముద్దీయరా యన్న నెగిరి గంతిడుచు హాయిగ కౌగిలించువాడు,
గీ॥ అట్టి పదునాలుగేడుల బొట్టె నెట్టు, లసురభీకరవనసీమ కనుపువాడ ?
ననుచు నేడ్చితి నెప్పుడో యపుడు, మరల నిపుడు నీచూలమున నట్టులేడ్చుచుంటి.

## ౮. పద్యం

వశిష్ఠుడు —

సీ॥ అజ రుద్ర విష్ణుల ఆకృతులకై లోక - వారంబులం బ్రోచు భాస్కరుండు
సత్యపాలనకయి సర్వంబు విడి కీర్తి - సాంద్రుడయ్యెను హరిశ్చంద్ర నృపతి,
తన తపోమహిమ గంగను భూమి వెలయించి - ప్రథితిగాంచెను భగీరథవిభుండు
గోద్విజార్చన మతిగొని యెంతయును యోగ్య - చరితుడయ్యె దిలీపచక్రవర్తి
గీ॥ అజుడు, రఘువును, దశరథావనివిభుండు,
అజర మమరంబు నగు యశంబందుకొనిరి
అట్టి నీ పూర్వులన్ మించి అసదృశముగ
క్షోణి నేలుము, రవికులసోమ, రామ.

## ౯. పద్యం

శ్రీరాముడు —

సీ॥ పాపఫలాంతవై భవ భార మానక పుణ్యకాననముకు బోవుమనియె
ధరణీనృపాలనోత్తరసైన పూతమౌ మునివృత్తి నిప్పుడే పూనుమనియె
ఎన్నటికైన నదేకాని యిది యుండ దది వేగ జూచుకొమ్మంచు బలికె
... ... ... ... ... ...
గీ॥ అట్టి కరుణార్ద్రచిత్తయైనట్టి తల్లి, ఋణ మెటులు తీర్చుకొందు? నంచేను చింత
పడ నరికెద ననుచు తీవ్రపడెద వీవు, తమ్ముడా యిది కీర్తిపథంబె నీకు.

## ౧౦. పద్యం

లక్ష్మణుడు—

గీ॥ రావలదటంచు బలుకకో రామచంద్ర
నిన్ను విడనాడి జీవము ల్నిలుపనయ్య
రామ రామా యటంచు నాప్రాణచయము
నిపుడె వహ్నిలోబడి త్యజియించువాడ.

## ౧౧. పాట

సీత— భాగ్యవతిని కానా? నే సౌభాగ్యవతిని కానా?
నాపతి రఘువు శ్రీపతికృపచే భూపతి యౌగాదా,
భూపతియౌటను గాంచగలుగుదే
భాగ్యవతిని కానా? నే సౌభాగ్యవతిని కానా?
సుమనోహరుడే సుగుణాకరుడే
సూర్యకులాన్వయశూరాగ్రణియే
రాముడు జగదభిరాముడు
ధర్మనిరతుడై ధరణి నేలగా
భాగ్యవతిని కానా? నే సౌభాగ్యవతిని కానా?

## ౧౨. పద్యం

శ్రీరా—

గీ॥ వెజ్జిరాముడు యుపసతి న్వీడలేక భీకర,పలాశసాంద్రాటవీప్రదేశమునకు
నామెనుగొనిపోయె వెనుక నేమి,ముప్పువచ్చునో?యని జనుల్మొచ్చటింత్రు.

## ౧౩. పద్యం

దశర—

సీ॥ చండాలుడను మదాంధుడ జడుడ కాం, తాజనతాలోలతాయుతుండ
పుత్రఘాతకుడను భూర్జరదేహుండ, వధ్యుడనైన నన్ వధము సేయు
నాతడేడీ? లక్ష్మణా తండ్రి నీకింత, కాలంబునకు దయగల్గె యిదె కి
రీటము లోక సంప్రీతి జేసెదు రాము, తలనుంచు మిదె నాదుతలను వంచి
గీ॥ నాడ కాని యెటులో చెప్పువాడవిను, శిరంబు గిరగిరదొరలుచు రాముపాద
ములనుబడవలె తెలిసెనా మోమున్న కేలు,పట్టితిని ఊఁఇక ఆగకుఅబ్బాయిదేల.

## ౧౪. పద్యం

శ్రీరా—

గీ॥ తరణికులమున నుదయించి తమ్ముడా, వశిష్ఠశిష్యుడవై పరమేష్ఠితుల్య
గాధిసుతు చేతదివ్యాస్త్రకాండ మంది, నందులకుతండ్రిచంపుటేనా ఫలంబు.

గీ॥ కల్లుద్రావినకంటె మైకమును జేయు, గాథకోపాగ్నినందితి కాన వెన్నో
బట్టి మెడజుట్టుకొనితండ్రిపాదములను, బడినగాని చూడను నీదువదనమింక.

## ౧౫. పద్యం

దశర—

సీ॥ సర్వమంగళగుణసంపూర్ణుడగు నిన్ను, నరుడు దైవముగాగ నరయుగాత
రామనామము భవస్తోమభంజన దివ్య, తారకనామమై తనరుగాత
కవులెల్ల నీ దివ్యకథ లెన్నొరీతుల, కొనియాడి ముక్తినొందుగాత
పదిమందియునులేని పల్లెలందున, రామమందిరములందు వెలయుగాత

గీ॥ ఎట్టివారితయు శ్రీరామ చుట్టబడక, వ్రాయబడకుండుగావుత, రామవాక్య
మనిన తిరుగనిదని యర్థమగుగాత, రామ, రామ, రామ, రామ, రామ, రామ.

## ౧౬. పాట

## శృంగిబేరిపురం పౌరులు

ఒకడు—శ్రీరామ చంద్రులకూ - పట్టాభిషేకమట
రండోయి పోదాము - పెబుని దరిసిద్దాము
అందరు—రండోయి పోదాము
౨ వ వాడు - రాముడే రాజైతే - క్షేమమే మనకెల్ల
తరలి దరిసెనమంది - ధన్యులమై వద్దాము
అందరు—రండోయి పోదాము
3 వ వాడు—పెరుగు వెన్నలనేను - పెబువు కంపిత్తాను
౪ వ వాడు—దోరమగ్గిన పళ్ళు దొరకు నే నిత్త
౫ వ వాడు—మోపు చెరుకులు కట్టి ముందుగా నే నిత్త
౬ వ వాడు - పాలకడవలు యియిగో - పాయసాన్నముకొరకు
౭ వ వాడు—కొండలోయలతేనె - కుంబాలు కురిపిత్త
అందరు—రండోయి పోదాము - పెబుని దరిసిద్దాము

## స్త్రీలు

మొదటి స్త్రీ-మాలక్ష్మి సీతమ్మ - మనకింక మారాణి
౨ వ స్త్రీ-పసుపు కుంకుమ చేత - పాదాలు కొలుదాము

3 వ స్త్రీ– పూలమాలలు కట్టి పూజించి వద్దాము
అందరు స్త్రీలు– రారమ్మ పోదాము – రాణినే చూద్దాము
గుహుడు– కన్నబిడ్డల గాన – కరుణించి యిలపైన
ఆదినారాయణుడే – అయోధ్యలో వెలసె
ఒక ముసలమ్మ– కనులున్నందులకు కరువుతీరా చూచి
ఇంకొకడు– తనువులూ తరియింప – తరలివద్దాము
ఒకడు – రండోయి పోదాము రాముపట్నానికి
రండోయి పోదాము రాముపట్నానికి.

## ౧౭. గూప్‌పాట – పడవపాట

అందరు – చిన్నోడ – పడవ – తోయిరా పెద్దోడ వేగి ॥తోయిరా॥
ఏలేసా – సీతారాం – అయిలేసా – జయజయరాం
ఏలేసా – సీతారాం – అయిలేసా – జయజయరాం

ఒడ్డున నున్నవాడు—
పడవెళ్లి పోతూంది – వడివడిగా సాగి
పడవనున్న ప్రభువు – పదిలముగ చేరాలి
గుహుడు–ఎల్లరను దరిచేరు – చల్లని పాదాలతండ్రి
తోల్లిది నా పుణ్యమే మెం? – మెల్లగ దాటింతు గంగ
అందరు–పడవ్వెళ్లి పోతూంది – వడివడిగా సాగి
గుహుని భార్య–జ్ఞాపు చుక్కానితో – ధ్యానపు తెరచాపతో
అందచందాల పడవ – హంసనడకల పడవ
అందరు – శ్రీరాములోరి అండ – సీతమ్మ కూరుచుండ
తోడు లచ్చనస్వామి నీదర్గె నిలుచుండ
పడవెళ్లిపోతూంది – వడివడిగా సాగి
పడవనున్న ప్రభువు – పదిలముగ చేరాలి

## ౧౮. పద్యం

భర—ఉ. తల్లివికావు నీవు చెడుదాయవు నాకు నృశంసతామతీ
చెల్లదు బల్కనీ మొగము చెల్లదు చూడగ భర్తృఘాతినీ
చెల్లెదె రాముమాతయు – సుశీల సుమిత్రయు లోనుగాగ మా
తల్లులు దుఃఖముల్ గనిరి – తథ్యము నీవిటు దాపురించుటన్.

## ౨౦. పాట

భరద్వాజుడు—

శ్రీహరి విలాసమేగా - జగము శ్రీహరి కటాక్షమేగా
మాయామానుషరూపుడు శ్రీహరి - మహిని రాముడై జనియించెనుగా,
యోగమాయయే యగు సీతాపతి - ఆదిశేషుడే ఆలక్ష్మణుడు
దానవసంహరణార్థము ఆతడే - తరలెను సీతాలక్ష్మణయుతుడై
శ్రీహరి విలాసమే - సాధుసంతాపము తీరునుగా
సర్వశుభములే సమకూరునుగా - ఇక - ధర్మ కర్మ నిరతిని జగమే
తనరు - శ్రీరాముని-అవతారంబుల-శ్రీహరి విలాసమే-జగము శ్రీహరికటాక్షమే
జగము - శ్రీహరి స్వరూపమే.

## ౨౧. పద్యం

భరద్వాజుడు —

మ. మునుల తపఃఫలంబున - మోక్షమొసంగెడి దాతవౌదు దు
ర్జనులను వంచి సజ్జనులను - రక్షణ సేసెడి నేతవౌచు పా
వన మొనరింప భూతలము - వైదికధర్మము లుద్ధరింపగా
మనుజుడవైన దేవుడవు - మార్గమెరుంగ నీవువె రాఘవా.

## ౨౨. గ్రూపు పాట

అందరు  రామరామ జయరామా - రామరామ రఘురామా
భరతుడు — రాముడు దివ్యపద - రాజీవములే - నాజీవములే యోగదా
పురుషోత్తముడౌ రాముని నామమె-స్మరియించుచు నే తరియింతునుగా
రామరామ జయరామా - రామరామ రఘురామా.

## ౨౩. పాట

సీత- పతిపదసేవా భాగ్యమె సతులకు, పరమపదంబే - యోగాదా,
రాముడు- ప్రశాంతమౌ యీ పర్ణకుటీరమె, శాంతిసౌఖ్యసదనంబౌ
లక్ష్మణుడు- పర్ణశాలయె స్వర్ణశాలయై స్వర్గసౌధమును తలపించునుగా
సీత- జలజల పారెడి సెలయేరదిగో, అమరగీతమును ఆలపించగా
రాముడు- వింతైతోచెను యీవనాంతరమె వేదగానమె సలిపెడుగా
లక్ష్మణుడు- రమణీయంబౌ యీ వనవాసమె, రాజ్యభోగముల మరపించెనుగా
రాముడు- సుందరమగు నీ వదనాబ్జము గని, మందారమె తలవంచెనుగా
మందారమె తలవంచెనుగా

## ౨౪. పద్యం

వశిష్ఠుడు-ఉ॥ నీవు మనుష్యమాత్రుడవె నిన్ను పితృవ్యథలంటునా? సె దే
వాళి ప్రార్థనన్ త్రిభువనావనభారము మోళిదాల్చి ధా
త్రీవిభుభంగి చెన్నలరు శ్రీకరచిన్మయమూర్తివీవు త
త్పావననామ మెల్లర వ్యథల్ హరియింపగ నీకు ఖేదమే.

## ౨౫. పద్యం

భరతుడు-

సీ॥ రామాభిషేకమో రామాభిషేకమో, యని పలవించిన యట్టి మీదు
కుత్తుక ల్కోదలంటు కోసెను మాతల్లి, రామచంద్రునిబాసి బ్రతుకగలరె ?
"మమ్మేలు మమ్మేలుమా"యంచు బలుకుడీ,బ్రతిమాలుడీ దైన్యభాషణముల
మోడ్పు చేతులనెత్తి మ్రొక్కుడీ పదముల,భక్తితో సాగిలబడుడి కడుపు

గీ॥ మంటదీర నందరు నొక్కమారు గొంతులెత్తి ఘొల్లున నేడ్వుడి ఒకపుడు
సరసవాక్తతికం బెనిమ్కు పటుసాంఘ్రి,కార్తిగురుదయాపాత్రమైనలరుజుండి

## ౨౬. పద్యం

శ్రీరాముడు-

సీ॥ స్థిరమైన నడువడి నరుల కందరకును,వలయును రాజ్యచాపల్యమునను
నే తండ్రిమాటను నిరసింప లోకులు, పరిహసింపరె? రామునంటి కొడుకు
భరతసౌమిత్రులవంటి తమ్ములు సీత,వంటి భార్యయు లేదు వసుధనంచు
ముందుయుగంబుల పురుషులు తలలూప,వలదె? ఈ రీతిని వారు నడచు

గీ॥ కొనవలదె?కష్టసుఖములు మనకు శాశ్వతములే?పదునాలుగేండ్లుదాటుతిరిగి
రానె?ధరను పాలింపనె?దానినంత-వరకు దము నీవు పాలింపవలదెతండ్రి

## ౨౭. గ్రూప్ పాట

భరతుడు సపరివారముగా-

శ్రీరామ రామ రఘురామ - శ్రీరామ రామ జయరామ
ధరణీరమణ దానవహరణ, భవవిదారణ పావనచరణ
సారవిచారణ జానకీరమణ, సారసభవాదినుతాచరణ
శ్రీరామ రామ రఘురామ, శ్రీరామా జయరామా,
శ్రీరామా జయరామా, శ్రీరామా జయరామా.

మంగళం.

వాణీ ప్రెస్, విజయవాడ — 1949.